పత్రికా ప్రకటన

నిర్దేశిత గడువులోగా దృక్పథ ప్రణాళిక పూర్తి చేయాలి

మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, జనవరి 22: దృక్పథ ప్రణాళిక-2051, మాస్టర్ ప్లాన్ ఫర్ -2041 ముసాయిదాను త్వరగా పూర్తి చేయాలని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్స్ అయిన లీ అసోసియేట్ సీనియర్ సభ్యులతో కమిషనర్ బుధవారం సమీక్షించారు. ఈ సమావేశంలో లీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పనీర్ సెల్వం , అర్బన్ డిసైనర్ రాజేందర్ సింగ్, ట్రాన్స్పోర్ట్ ప్లానర్ బి.ఎం .శెట్టి దృక్పథ, మాస్టర్ ప్లాన్ లో పొందుపరచిన అంశాలను వివరించారు. సిటీ కి కనెక్టివిటి, ట్రాఫిక్ నియంత్రణకు తగ్గించడానికి సూచనలు కూడా ప్రణాళికల్లో ఉండేలా పొందుపరచాలన్నారు. ఇటీవల నిర్వహించిన పలు సమావేశాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు వెలుబిచ్చిన అభిప్రాయాలను కూడా ప్రణాళికల్లో పొందుపరచాలని కమిషనర్ సూచించారు. అదే విధంగా విశాఖపట్నంతో పోలికలున్న నగరాలైన చెన్నై, ముంబై, కొచ్చిన్, సూరత్ నగరాలకు అవగాహన పర్యటనలను కూడా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అన్ని రంగాలను క్రోడీకరిస్తూ నిర్దేశిత గడువు లోగా ముసాయిదా ను ప్రకటించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశం లో చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ